క్లుప్తంగా

ఎల్ఆర్ఎస్ దరఖాస్తు పరిశీలన



మద్దూరు: మండలంలో గతంలో ఎల్ఆర్ఎస్ కోసం దరఖాస్తు చేసుకున్న వారికి ప్లాట్ల స్థలాలను పంచాయతీ కార్యదర్శులు పరిశీలించారు. గురువారం మండలంలోని ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను పంచాయతీ కార్యదర్శి రాము, సిబ్బంది పరిశీలించారు. ఈ దరఖాస్తులను యాప్‌లో అప్‌లోడ్ చేసినట్లు తెలిపారు. గతంలో ఎల్ఆర్ఎస్ కోసం దరఖాస్తు చేసుకున్న వారు 1386మంది ఉండగా ఇప్పటి వరకు 131 మంది దరఖాస్తులను అప్రువల్ చేసినట్లు అధికారులు తెలిపారు. మిగితా దరఖాస్తులు వెంటనే పరిశీలించి ఈ సర్వేను పూర్తి చేయనున్నట్లు ఎంపీడీఓ నర్సింహారెడ్డి తెలిపారు.

నేడు వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభం

మక్తల్: మండలంలోని పారేవులలో యూత్ ఆధ్వర్యంలో శుక్రవారం వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభించనున్నట్లు నిర్వాహకులు పరుశురాం, అభి, శివ, దశరథ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలో పాల్గొనదలచినవారు ఎంట్రి ఫీజు 500 మాత్రమే ఉంటుందని అన్నారు. గ్రామానికి చెందిన దాతలు రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు తెలిపారు.

ప్రతి గ్రామంలో సభ్యత్వాలు పెంచాలి



కోస్గి: బీజేపీని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా గ్రామీణస్థాయి నుంచి పట్టణ స్థాయి వరకు ప్రతి గ్రామంలో పార్టీ సభ్యత్వాలు పెంచాలని జిల్లా ఇన్‌చార్జి విష్ణువర్ధన్‌రెడ్డి సూచించారు. ఈ మేరకు గురువారం మున్సిపల్ పరిధిలోని సంపల్లిలో సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విజయం సాధించేలా గ్రామగ్రామాన సభ్యత్వాలు చేయించాలన్నారు. అనంతరం పలువురితో పార్టీ సభ్యత్వం చేయించారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ప్రతాప్‌రెడ్డి, అసెంబ్లీ కో కన్వీనర్ కోటకొండ రాము, నాయకులు వెంకటయ్య, శంకర్, గంగిరెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఉపాధిహామీ కూలీలకు దుస్తుల పంపిణీ



మహబూబ్‌నగర్ రూరల్: మండలంలోని గాజులపేటలో గూంజ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఉపాధిహామీ కూలీలకు గురువారం దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధి వరదాసు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో ఉన్న పేద వర్గాలను దృష్టిలో ఉంచుకుని సంస్థను స్థాపించినట్లు తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ పార్లమెంట్ ప్రచార కార్యదర్శి కోస్గి సతీష్‌కుమార్, ఫీల్డ్ అసిస్టెంట్ తిరుపతయ్య, నాగరాజు, సవారి సత్యనారాయణ, బి.రవికుమార్, బాలకృష్ణ పాల్గొన్నారు.

ఉత్తమ కవితకు ప్రశంసాపత్రం

కోయిల్‌కొండ: ప్రపంచ తపాల దినోత్సవం సందర్భంగా 'తపాలా సేవల ప్రాముఖ్యత' అనే అంశంపై తెలుగు వెలుగు జాతీయ సాహిత్యవేదిక ఆధ్వర్యంలో అంతర్జాలంలో కవిసమ్మేళనం నిర్వహించారు. 'పోస్టుమాన్' శీర్షికతో అద్భుతంగా కవిత రాసిన సందర్భంగా మండల కేంద్రానికి చెందిన జోషి మధుసూదనశర్మకు కోయిల్‌కొండ సబ్ పోస్టాఫీస్ అధికారి అమర్దీప్ ప్రశంసాపత్రం అందజేసినట్లు ఆయన తెలిపారు.





మద్దెల్‌బీడ్‌లో..



పేట అంబాభవాని ఆలయంలో ..



శక్తిపీఠంలో



దామరగిద్దలో అమ్మవారి పూజలో పాల్గొన్న భక్తులు

దుర్గాదేవి నమోస్తుతే



నారాయణపేటలో మహాలాంబికాదేవిగా..

సాక్షి, నెట్‌వర్క్: దేవీశరన్నవరాత్రులను పురస్కరించుకొని గురువారం జిల్లాలోని వివిధ ఆలయాల్లో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. మహిళలు కుంకుమార్చన చేశారు.

- నారాయణపేట పట్టణంలోని దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఎనిమిదోరోజు గురువారం అమ్మవారు దుర్గాదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఈ మేరకు.. ఆలయాల్లో ప్రత్యేక అలంకరణలు చేసి భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు.
- మరికల్ మండల కేంద్రంలో వివిధ గ్రామాల్లో దుర్గాదేవి అవతరంలో ఉన్న అమ్మవారికి పూజలు చేసి అన్నదానం నిర్వహించారు.

దసరాకు ముస్తాబు..

దసరా పండగా సందర్భంగా పట్టణంలో యువక మండలి ఆధ్వర్యంలో గురువారం రహదారులపై కాషాయ జెండాలను ఏర్పాటు చేశారు.

- మద్దూరు మండలంలోని ఆయా గ్రామాల్లో ప్రతిష్ఠించిన అమ్మవారి మండపాల్లో గురువారం అమ్మవారు మహిషాసుర మర్ధినిగా పూజలందుకున్నారు. ఈ మేరకు.. మహిళలు అమ్మవారికి కుంకుమార్చన, ప్రత్యేక హారతులిచ్చారు.



మద్దూర్‌లో ఆలయంలో అమ్మవారికి హారతులిస్తున్న మహిళలు

- కృష్ణా మండల పరిధిలోని వాసునగర్‌లోని ఎత్తిపోతల పథకం వద్ద ప్రతిష్ఠించిన దుర్గామాతకు భక్తులు ప్రత్యేక పూజలు చేసి, అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.
- దామరగిద్ద మండలంలోని ఆయా గ్రామాల్లో ఆలయాల్లో ప్రేత్యక మండపాల్లో ప్రతిష్ఠించిన దుర్గామాత విగ్రహాలను ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు అన్నదానం ప్రసాద వితరణ చేపట్టారు. అలాగేబాపన్‌పల్లి గ్రామ శాంతినగర్‌లో ప్రతిష్ఠించిన దుర్గామాత పూజల్లో భీస్మ ఇన్‌ఫ్రా డెవలపర్స్ మేనిజింగ్ డైరెక్టర్ రాజ్‌కుమార్ పాల్గొన్నారు. అనంతరం మహిళలతో కలిసి బతుకమ్మ ఆడిపాడారు. కార్యక్రమంలో శ్రీనివాస, సంతోష్, వెంకటేష్, బస్వరాజ్‌గౌడ్, నారాయణ, రంగయ్యగౌడ్, తిప్పన్న, నర్సింహులు, శ్రీనివాస్ పాల్గొన్నారు.



నారాయణపేట చౌడేశ్వరీ ఆలయంలో



దామరగిద్దలో దుర్గామాత పూజలో పాల్గొన్న భక్తులు



మరికల్‌లో పూజల్లో పాల్గొన్న భక్తులు

పీడీఎస్ రైస్ పట్టివేత



నారాయణపేట: జిల్లా కేంద్రంలోని గోపాల్‌పేట్‌లోని రేకుల షెడ్డులో పీడీఎస్ రైస్ అక్రమంగా నిల్వపెట్టారని సమాచారం అందుకున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడులు చేసి 7.73 క్వింటాళ్ల బియ్యాన్ని పట్టుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. విచారించగా కర్ణాటక రాష్ట్రం, గుల్బర్గా జిల్లా మద్కల్ గ్రామానికి చెందిన భీమప్పకు చెందినవిగా గుర్తించారు. డీటీ కాలప్ప పంచనామా చేసిన తర్వాత భీమప్పపై కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఏఎస్ఐ ఆంజనేయులు తెలిపారు. ఎవరైనా అక్రమంగా పీడీఎస్ రైస్ నిల్వ ఉంచిన, రవాణా చేసిన అమ్మిన అట్టి వారిపై చట్టప్రకారం చర్యలుంటాయని హెచ్చరించారు.

రోడ్డు మరమ్మతు చేపట్టాలని వినతి



మక్తల్: మండలంలోని జక్లేర్‌లో చెరువుకట్టపై రోడ్డు మరమ్మతు పనులను చేపట్టాలని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి గురువారం పట్టణంలోని సామాజిక కార్యకర్త బిజ్వార్ మహేష్‌గౌడ్ వినతిపత్రం అందజేశారు. చెరువు కట్టపై కంకర తేలి వాహనదారులకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయని అన్నారు. వెంటనే మరమ్మతు పనులు చేపట్టాలని ఆయన కోరారు. కార్యక్రమంలో విజయ్‌కుమార్, వీరశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బావిలో పడి ఎద్దు మృతి

మాగనూర్: మండలంలోని తళంకేరిలో రైతు అంజప్పకు చెందిన ఎద్దు ప్రమాదవశాత్తు బావిలో పడి మృతి చెందింది. వివరాలిలా.. గ్రామానికి చెందిన రైతు తన పొలం వద్ద ఎద్దును రోజు మాదిరిగానే బావి పక్కన కట్టేసి ఉంచగా మేతకోసం అటుగా వెళ్లి బావిలో పడిపోయింది. దీంతో పైకి రావడానికి మార్గం లేకపోవడంతో ఎద్దు మృతి చెందిందని తెలిపారు. ఎద్దు విలువ దాదాపు రూ. 60వేలు ఉంటుందని, ప్రభుత్వ పరంగా తమను ఆదుకోవాలని రైతు వేడుకున్నారు.

కుటుంబ సభ్యులతో ఎక్కువగా గడపాలి



ఉట్కూర్ ఆస్పత్రిలో అవగాహన కల్పిస్తున్న డాక్టర్ శ్రీలత

ఉట్కూర్: ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా గురువారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అవగాహన నిర్వహించారు. ఈ మేరకు.. డాక్టర్ శ్రీలత మాట్లాడుతూ.. మానసిక వ్యాధిగ్రస్తుల సంఖ్య రోజురోజుకు పెరుగుతుందని, జీవనశైలితో అందరూ బాగా ఒత్తిడికి గురవుతున్నారన్నారు. దీనిని నివారించాలంటే కుటుంబ సభ్యులతో ఎక్కువగా గడపాలని ఒంటరి జీవితాన్ని వదిలి పెట్టాలని అనవసరమైన ఆందోళనలకు గురికావొద్దన్నారు. పిల్లలు కూడా చదువు విషయంలో కానీ ఎక్కువగా మానసిక ఒత్తిడికి గురవుతున్నారని తెలియజేశారు. కార్యక్రమంలో వైద్యసిబ్బంది విజయ్‌కుమార్, నర్సింహులు, శ్రీనివాసులు, సౌందర్య, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ అంజమ్మ పాల్గొన్నారు.

మాగనూర్: ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా గురువారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ రాణి తేజశ్విని అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ మేరకు.. ఆమె మాట్లాడారు.. ప్రజలు ముఖ్యంగా జీవన శైలితో అందరూ బాగా ఒత్తిడికి గురవుతున్నారని, దీనిని నివారించాలంటే కుటుంబ సభ్యులతో ఎక్కువగా గడపాలని సూచించారు. సూపర్‌వైజర్ వెంకటేశ్వర్లు, ఏఎన్ఎం సుధారాణి, ఆశాకార్యకర్తలు కృష్ణవేణి, రేణుక, సరిత, అంజమ్మ, అలివేలు, నారయణమ్మ పాల్గొన్నారు.



మాగనూర్‌లో అవగాహన కల్పిస్తున్న డాక్టర్ రాణి తేజశ్విని

పంటలను పరిశీలించిన శాస్త్రవేత్తలు



కంది, వరి పంటలను పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు

కోస్గి: గుండుమాల్ మండల పరిధిలోని బోగారంలో గురువారం పాలమూరు ఏరువాక కేంద్రం, పాలెం వ్యవసాయ పరిశోధన కేంద్రం శాస్త్రవేత్తలు వివిధ పంటలను పరిశీలించారు. అధిక వర్షాలతో వరి, కంది పంటలకు తెగుళ్లు సోకినట్లు గుర్తించడంతోపాటు పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించి పంటల రక్షణకోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సస్యరక్షణ చర్యలో భాగంగా వాడాల్సిన మందుల గురించి రైతులకు సమగ్రంగా వివరించారు. కంది పంటలో కాండం విరుపు తెగులు, ఎండు తెగులు గుర్తించామని, ఈ తెగుళ్ల నివారణకు కాపర్ ఆక్సిక్లోరైడ్ శిలీంద్ర నాశిని పిచికారి చేయాలన్నారు. పత్తిలో పెను బంక, రసం పీల్చే పురుగులు గుర్తించామని, వీటి నివారణకు ఆస్సెట్ మరియు ఇమిడా మందులు పిచికారి చేసుకోవాలని సూచించారు. వరిలో సైతం తెగుళ్ల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను రైతులకు వివరించారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు భరత్ భూషణ్‌రావు, దివ్య రాణి, ఏఈ రామకృష్ణ, ఏఈఓ తిరుపతి పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు అందజేత

కొత్తకోట: దసరా పండుగ సందర్భంగా ఆరోగ్య క్రికెట్ క్లబ్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ పోటీలు గురువారం ముగిశాయి. ఐదురోజుల పాటు నిర్వహించిన ఈ పోటీల్లో మొత్తం 9జట్లు పాల్గొనగా గురువారం జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో విజేతలుగా నిలిచిన జట్టు సభ్యులకు కొత్తకోట సీఐ రాంబాబు, ఎస్ఐ మంజునాథ్‌రెడ్డి బహుమతులను అందజేశారు. అదేవిధంగా ఎంబీబీఎస్‌లో సీటు సాధించిన విద్యార్థులు సిరిచందన, అక్షయ, శ్రీనిధిని క్లబ్ సభ్యులు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఇటీవల వెలువడిన డీఎస్సీ ఫలితాల్లో ఎస్‌జీటీగా జిల్లా మొదటి ర్యాంక్ సాధించిన లక్ష్మిని పూలమాలలు వేసి శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ఫౌండర్ శేఖర్‌గౌడ్, అధ్యక్షుడు లక్ష్మీరెడ్డి, గుంత శివ, నవీన్‌రెడ్డి, బాలకృష్ణ, రాము, విజయ్, ఆంజనేయులు, కృష్ణ ఉన్నారు.

భక్తిశ్రద్ధలతో ఆయుధపూజ



నారాయణపేట రూరల్: పట్టణంలో దూల్‌పేట అంబాభవాని ఆలయంలో గురువారం బజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో ఆయుధ పూజ భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అధ్యక్షుడు వడ్ల శ్రవణ్ కుమార్, విశ్వహిందూ పరిషత్ కార్యదర్శి ప్రవీణ్ కదుదాస్ మాట్లాడుతూ.. యువత దేశం కోసం హిందూ ధర్మం కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రపంచ దేశాలలో అన్నిటికంటే మన హిందూ ధర్మం చాలా గొప్పదని, అలాంటి ధర్మాన్ని కాపాడుకునే బాధ్యత యువతపై ఉందని చెప్పుకొచ్చారు. కార్యక్రమంలో నర్సింహులు, డాక్టర్ రాంబాబు, మిలగిరి కాంబ్లే, సూర్యకాంత్, రామకృష్ణ, వెంకటేష్, విజయ్, ఆకాష్, రాకేష్, రవి, చరణ్, నరేష్, శివాజీ, రవి, బాలరాజ్ పాల్గొన్నారు.

డీఆర్‌సీసీ కార్మికులకు చీరల పంపిణీ



మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: స్థానిక కోయిల్‌కొండ ఎక్స్ రోడ్డులోని డంపింగ్ యార్డులో డీఆర్‌సీసీ కార్మికులకు గురువారం సాయంత్రం మున్సిపల్ కమిషనర్ డి.మహేశ్వర్‌రెడ్డి దసరా కానుకగా చీరలు పంపిణీ చేశారు.

సమస్యల పరిష్కారానికి కృషి

ఆత్మకూర్: పీఆర్టీయూ టీఎస్ ఉపాధ్యాయ సంఘంలో ఆత్మకూర్‌కు చెందిన వగ్గు విజయప్రకాష్, కొండ సత్యనారాయణ, శ్రీరాములు, సద్దల శ్రీనివాసులును రాష్ట్రశాఖ అసోసియేట్ అధ్యక్షుడిగా నియమిస్తూ.. పత్రాలను రాష్ట్ర అధ్యక్షుడు శ్రీపాల్‌రెడ్డి అందజేసినట్లు మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రాఘవేందర్, విజయ్ తెలిపారు. ఆత్మకూర్ నుంచి ఒకేసారి రాష్ట్ర శాఖలో నలుగురికి చోటు కల్పించడం హర్షణీయమన్నారు. ఈసందర్భంగా సంఘం నాయకులు రాజు, వెంకటన్న, శ్రీనివాసులు, హన్మంతు, సత్యం, హన్మంత్‌రావు, దోమ శ్రీను, శ్రీరామ్, శిల్ప, విజయలక్ష్మి, సుధారాణి, సంతోష తదితరులు అభినందించారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రతి ఒక్కరికీ చేరాలి



క్షేత్రస్థాయిలో పనులను పరిశీలిస్తున్న ఎస్ఎల్ఎం టీం సభ్యులు

మాగనూర్: కేంద్రం ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి పథకం క్షేత్రస్థాయిలో ప్రతి ఒక్కరికీ అందేవిధంగా అధికారులు చూడాలని ఎన్ఎల్ఎం (నేషనల్ లేవల్ మానిటరింగ్) టీం సభ్యులు ప్రవీణ్ పాటిల్, మధుసూదన్ దేశ్ పాండే అన్నారు. వారు జిల్లా వ్యాప్తంగా పది గ్రామాలను ఎంపిక చేసుకుని కేంద్ర ప్రభుత్వ పథకాలు గ్రామాల్లో చేరుతున్నాయ లేదా? అనే విషయంపై విచారణ చేసేందుకు వచ్చినట్లు తెలిపారు. అందులో భాగంగా గురువారం మండలంలోని అమ్మపల్లి, కొల్పూర్ గ్రామాల్లో పర్యటించి చేపట్టిన పనులపై ఆరాతీశారు. ముఖ్యంగా వారు పంచాయతీ (రిజిస్టర్లు) నిర్వహణ, ఉపాధిహామీ పనులకు సంబంధించి లబ్ధిదారులతో మాట్లాడి వారికి అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా కేంద్ర ప్రభుత్వం నిధులతో గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో వెళ్లి పరిశీలించి వివరాలను నమోదుచేసుకున్నారు. పూర్తి వివరాలతో నివేదిక తయారుచేసి కేంద్ర గ్రామీణ అభివృద్ధి శాఖకు సమర్పించనున్నట్లు తెలియజేశారు. డీఆర్‌పీ వినయ్, షేక్ సర్ఫరాజ్, ఎంపీడీఓ రహ్మతుద్దీన్, ఇన్‌చార్జి ఎంపీఓ విజయలక్ష్మి, ఏపీఎం వనిత కుమారి, ఇన్‌చార్జి ఏపీఓ హర్షవర్ధన్, పంచాయతీ కార్యదర్శులు రవికుమార్, మల్లేష్ పాల్గొన్నారు.


సద్దుల బతుకమ్మ సంబరాలు



కోస్గిలో బతుకమ్మలతో అంగన్‌వాడీ టీచర్లు

కోస్గి: గుండుమాల్ మండల కేంద్రంలో బతుకమ్మ వేడుకలను ఐసీడీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించగా అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు రంగురంగులపూలతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించి బొడ్డెమ్మలు వేసి ఆడి పాడారు. అనంతరం గ్రామ శివారులోని చెరువులో బతుకమ్మను నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు బాలమణి, సమంత, మణిమాల, నీరజ, సుచరిత, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

కృష్ణా: మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన బతుకమ్మ సంబరాల్లో గురువారం మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి మహిళలతో కలిసి బతుకమ్మ ఆడారు. అనంతరం పండగ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో నాయకులు శివరాజ్‌పాటిల్, రామకృష్ణాదణి, అమర్‌కుమార్ దీక్షిత్, జిందప్ప, శివప్ప, శంకరప్ప, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



కృష్ణాలో బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చిట్టెం

క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయి

కొత్తకోట రూరల్: క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయని పెద్దమందడి ఎస్ఐ యుగంధర్‌రెడ్డి అన్నారు. మండలంలోని పామిరెడ్డిపల్లిలో గురువారం నిర్వహించిన పీపీఎల్ 5 కు ముఖ్య అతిథిగా హాజరై క్రికెట్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన క్రీడాకారులతో మాట్లాడుతూ ఆటల్లో గెలుపుఓటములు సమానమని, వాటిని క్రీడాస్ఫూర్తితో స్వీకరించాలని కోరారు. విజేతలకు మొదటి బహుమతి రూ.15వేలు ఎమ్మెల్యే మేఘారెడ్డి, ద్వితీయ బహుమతి రూ.7,500 ను రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి తనయుడు ఆదిత్యారెడ్డి ప్రకటించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మన్నెపురెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, శ్రీశైలం, యాదగిరిగౌడ్, కిరణ్‌కుమార్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, రమేష్‌గౌడ్, లక్ష్మణ్‌గౌడ్, నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

పాన్‌గల్: క్రీడలు మానసికోల్లాసాన్ని పెంపొందిస్తాయని, యువత చదువుతో పాటు క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని కాంగ్రెస్ మండల నాయకుడు రాముయాదవ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో పాన్‌గల్ ప్రీమియం లీగ్(పీపీఎల్) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలను ఆయన ప్రారంభించారు. విజేతలకు అందజేస్తున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు.